

డాబా హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లకు అనుమతి లేదు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు.. హోటళ్లు సీజ్ చేస్తాం

సంగారెడ్డి మెదక్

శుక్రవారం 06 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:15

రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు

సాగు చేయాలి

- కలెక్టర్ ప్రతిమాసింగ్



నవంబర్ 5 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో రబీ సాగులో రైతులు ఎదుర్కొనే పరిస్థితులు, నీటి కొరత వల్ల కలిగే నష్టాలను కలెక్టర్ గురువారం ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు రైతులతో వ్యవసాయ బోర్లు, ఇతర సాగునీటి వనరుల పరిస్థితిని వివరిస్తూ పంటల ఎంపిక, ప్రత్యామ్నయ సాగు విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సీజన్‌లో పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటల సాగు చేపట్టాలని, వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

వివరాలు 2లో



మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు

నవంబర్ 5 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరుతూ బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందచేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వల్లకాటి రాజకుమార్, అప్పం శ్రీనివాస్, గంజి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల జయరాములు మరియు రాజకీయ విభాగం అధ్యక్షులు గుంటి నాగేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి డిమాండ్



మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

పెద్ద శంకరంపేట్ మండలంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పంటలు ఎండిపోయి పెట్టుబడులు కోల్పోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను పట్టించుకోకుండా చోద్యం చూస్తోందని గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.పెద్ద శంకరంపేట్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేట్ పట్టణంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని, అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ..

పెద్ద శంకరంపేట్ మండలంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నా, రైతులు తీవ్రంగా నష్టపోతున్నా స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి మాత్రం రైతుల కష్టాలు పట్టడం లేదా అని ప్రశ్నించారు. రైతుల పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం కనీసం నష్టపరిహారం అందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

వివరాలు 2లో

పెద్ద శంకరంపేట్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి డిమాండ్

మొదటిపేజీ తరువాయి

ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ప్రజల కష్టాల్లో అండగా నిలవాలి కానీ, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విఫలమవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. పెద్ద శంకరంపేట్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ఎమ్మెల్యే గారు ఇప్పటివరకు ఏం సాధించారని ప్రశ్నించారు.

రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..? రైతుబంధు ఎక్కడ..?

రైతులకు అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను నట్టేట ముంచుతోందని విమర్శించారు. రైతులకు అండగా నిలిచే రైతుబీమా పథకాన్ని నిలిపివేసే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కరువుతో పంటలు నష్టపోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

రైతుల సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు.. పోరాటం ఆగదు!

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కళ్లు తెరిచి పెద్ద శంకరంపేట్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలి. రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.రైతుల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని భూపాల్ రెడ్డి గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యదుల,సర్పంచులు కోణం అంజయ్య,



సాయిలు, విఠల్ నాయక్, మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, రవీందర్,మాజీ ఎంపీటీసీలు దత్తు,సంగన్న, నాయకులు లింగయ్య సర్,వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, సంగమేశ్,రావుజా నాయక్,సాయిలు, బింగో సత్యనారాయణ శ్రీశైలం,పండరి,రాములు, ప్రవీణ్, అంజయ్య ఆగమయ్య చంద్రకాంత్,యాదగిరి, బేతయ్య, మల్లేశం, ప్రభాకర్,, దుర్గయ్య, బంచ దుర్గయ్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మొదటిపేజీ తరువాయి



విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ భూ గర్భ జలాలు తగ్గి బోర్లలో ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో నీటి లభ్యతను అంచనా వేయకుండా వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల ఎంపికపై రైతులకు అందిస్తున్న సూచనలు పాటించాలని సూచించారు. వ్యవసాయ, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలన్నారు.సరైన సమయంలో పంటల సాగును ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు పంట పొలాల్లో ఫామ్ పాండ్స్, పర్యూలేషన్ ట్యాంకులు ఏర్పాటు చూసుకోవాలి స్పష్టంచేశారు.



డాబా హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లకు అనుమతి లేదు

మొదటిపేజీ తరువాయి

కల్లెక్టర్, నవంబర్ 5, ప్రజాజ్యోతి:

డాబా హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం కల్లెక్టర్ మండల పరిధిలోని డాబా హోటళ్ల యజమానులు, నిర్వాహకులను కల్లెక్టర్ డిప్యూటీ తహశీల్దార్ పవన్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా డాబా హోటళ్లలో మద్యం సేవించేందుకు ఎవరినీ అనుమతించకూడదని యజమానులకు, నిర్వాహకులకు అధికారులు స్పష్టమైన సూచనలు చేశారు. నిబంధనలను ఉల్లంఘించి మద్యం సిట్టింగ్‌లకు అవకాశం కల్పించినా, మద్యం సేవించేందుకు అనుమతించినా కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత డాబా హోటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా హోటల్ నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పశువులకు నట్టల నివారణ మందులు, చర్మవ్యాధి టీకాలు.....

- పశువులకు నట్టల నివారణ కార్యక్రమం.....

కొల్చారం,నవంబర్ 05(ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని యనగండ్ల, కిష్టాపూర్ గ్రామాల్లో పశువులకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక వాస్ ఆధ్వర్యంలో ఆవులు, దూడలు, గేదెలకు నట్టల నివారణ మందులతో పాటు చర్మవ్యాధి నివారణ టీకాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక వాస్ మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు, చర్మవ్యాధి నివారణ టీకాలు వేయించడం ద్వారా వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకో వచ్చన్నారు. రైతులు ప్రభుత్వం చేపడుతున్న పశువైద్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పశుసంపదతో రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్, ప్రభాకర్, మానయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.....

ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించిన నరసమ్మ....

కొల్చారం,నవంబర్ 05(ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలనీ, కరువు నివారణ కోసం పదివేల కోట్లు ప్రకటించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం కొల్చారం అని మండలం తహసిల్దార్ శ్రీనివాస్ చారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కరువు ప్రకటించలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 90% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారనీ,వేసిన పంటలే ఒకవైపు ఎండిపోయి రైతులు , వ్యవసాయ దారులు నష్టపోతున్నారని వారు అన్నారు. జిల్లా అధికారులకు లెనిన్ ప్రభావం కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జిల్లా లో మనోహరాబాద్ మండలంలో ఎన్ని ఎకరాల భూమి సాగు చేస్తున్నారు లెక్కలు చెప్పాలని వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో పాలకులు మనోహరబాద్ ఒక్క మండలాన్ని మాత్రమే కరువు మండలం గా ఎలా నిర్ణిస్తారని జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 2.లక్షల ఎకరాలలో సాగు చేస్తున్నారు అని అన్నారు. ఇప్పటి కైనా ప్రభుతం వెంటనే స్పందించి మెదక్ జిల్లా ను సంపూర్ణంగా కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా ఆందోళన చేపడుతామని అన్నారు.ఈకార్యక్రమంలో కిష్టయ్య పాల్గొన్నారు.



వెల్మకన్న గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతలకు మార్కౌట్లు

కౌడిపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):

కౌడిపల్లి మండలంలోని వెల్మకన్న గ్రామంలో గురువారం నాడు జలసిరి పనులలో భాగంగా సామూహిక ఇంకుడు గుంతలు, బోర్ వెల్ రీఛార్జ్ గుంతలు, డ్రైన్, సోక్ పిట్ పనులకు స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో మార్కౌట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ లీల, ఉపసర్పంచ్ ప్రభు, వార్డు మెంబర్ జాజాల రేణుక, ఎంపిఓ రామారావు, ఏపీవో పుణ్యదాస్, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ ఆర్డబ్ల్యూఎస్ ఫీల్డ్ మెన్ గోపాల్, కారోబార్ నాగభూషణం, గ్రామపంచాయతీ సిబ్బంది శివయ్య, లక్ష్మి పాల్గొన్నారు.







కొల్చారం పోలీస్ స్టేషన్ సందర్శించిన.....

- మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి....

కొల్చారం,నవంబర్05(ప్రజా జ్యోతి)

మెదక్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కృష్ణమూర్తి గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల స్థితిగతులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు మరియు సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కేసుల దర్యాప్తులో నాణ్యత పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు.అలాగే శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అహ్మద్ మొహిద్దీన్, డబ్ల్యూ ఏ ఎస్సై లక్ష్మి, సిబ్బంది పీసీ ప్రవీణ్, రాజు , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ నగేష్



నవంబర్ 5 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

భూముల సర్వే ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా అదన పు కలెక్టర్ నగేష్ అన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోజిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ అధికారి ఏ.డి కిషన్ ఆధ్వర్యంలో భూముల రీ సర్వే ప్రక్రియపై లైసెన్స్ సర్వేయర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ పలు కీలక సూచనలు చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగాచేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని లైసెన్స్ సర్వేయర్లను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సర్వే మరియు హద్దుల గుర్తింపు (ఎఫ్-లైన్) దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, భూముల రీ-సర్వేలో అలసత్వం చూపినా లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరికరాలైన డీజీపీఎస్ (డిజిపిఎస్), రోవర్లు మరియు టోటల్ స్టేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. సర్వే పేరుతో రైతులను, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని, నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుములను మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సర్వేయర్లు మరియు జిల్లా పరిధిలోని లైసెన్స్ సర్వేయర్లు పాల్గొన్నారు.



చిలిపిచేడ్ ఉన్నత పాఠశాలను సందర్శించిన టి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి... దండే అపర్ణ





నవంబర్ 5 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

చిలిపిచేడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన తెలంగాణ రక్షణ సేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ దండె అపర్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సాధించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ (టి ఆర్ ఎస్) నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దండె అపర్ణ గురువారం చిలిపిచేడ్ మండల కేంద్రంలోని (ఎంపీపీ ఎస్)మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)నుసందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను, మౌలిక వసతులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థులు,ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దండె అపర్ణ మాట్లాడుతూ.. పాఠశాలలోని 6, 7, 8 తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయని, విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ఇక్కడ ఒక కొత్త బిల్డింగ్ నిర్మించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సమస్యలను తక్షణమే పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.అక్షయపాత్ర భోజనంలో నాణ్యత పెంచాలి: విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేయడం జరిగింది.విద్యార్థులకు అందిస్తున్న అక్షయపాత్ర మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సి ఉందన్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తించారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా భోజనంలో మరింత నాణ్యతను పెంచాలని, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆమె సంబంధిత నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివ పేద విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని అపర్ణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యా యులు , ఉపాధ్యాయులతోకలిసి పాఠశాల వసతులపై చర్చించారు.





నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నీరేష్ కు ఘన సన్మానం

కౌడిపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):

కౌడిపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నీరేష్ ను గురువారం నాడు కౌడిపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై నీరేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ కృష్ణ గౌడ్ కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్‌తో కలిసి ఎస్సై నీరేష్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, లక్ష్మీ శరత్, దేవేందర్, గ్రామ పెద్దలు పుండరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, వెంకటేశం గుప్తా, రమేష్ గౌడ్, తిరుమలేష్, నాగరాజు, రమేష్, నాసర్ ఖాన్, అశోక్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

గురు పీఠంలో ప్రత్యేక పూజలు

భక్తులకు అన్నప్రసాద వితరణ

గురుపీఠం ఫౌండర్,ఛైర్మన్ శివకుమార్ గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 05:

శివ్వంపేట మండలం గూడూరులోని శ్రీ గురుపీఠంలో గురువారం ప్రత్యేక ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు నిర్వాహకులు నిర్వహించారు, ఆధ్యాత్మిక మార్గంలో తొలి అడుగుగా ఉపకరించే అరుదైన, శాస్త్రోక్తమైన శ్రీ దత్తాత్రేయ స్వామి పంచాయతనం,పంచవటి,షిరిడీ సాయిబాబా మందిరాలను దర్శించుకుని భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు,శ్రీ గురుపీఠంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి పంచాయతనం భక్తుల ఆధ్యాత్మిక చింతనకు మార్గదర్శకంగా నిలుస్తూ,అనేక ప్రాపంచిక సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఆధ్యాత్మిక ప్రేరణ అందిస్తుందని తెలిపారు.ఉదయం 6:30 గంటలకు బాబాకు మంగళస్నానం,8 గంటలకు బాబా అర్చన,హారతి,9 గంటలకు శ్రీ దత్తాత్రేయ స్వామి పంచాయతనానికి అభిషేకం,అర్చన నిర్వహించి అనంతరం హారతి ఇచ్చారు.మధ్యాహ్నం 12 గంటలకు బాబా మధ్యాహ్న హారతి,మధ్యాహ్నం 1:30 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గురు పీఠం అర్చకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు,



ప్రతి బిడ్డ జీవితం అమూల్యమైనది. కలెక్టర్

- అప్పుడే పుట్టిన బిడ్డలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వదిలివేయకండి.
- పిల్లలను అనాథలుగా వదిలేయకండి... మీకు మేమున్నాం -- ప్రతి బిడ్డ బాధ్యత ప్రభుత్వానిదే!
- పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకూడదు
- పరిస్థితి ఏదైనాకావచ్చు... కానీ ఆ బిడ్డకు జీవించే హక్కు ఉంది.లిలి
- బిడ్డను పెంచలేని పరిస్థితి ఉంటే వెంటనే మహిళా, శిశు సంక్షేమ శాఖను సంప్రదించండి.
- ప్రతి బిడ్డకు రక్షణ కల్పించడం మా బాధ్యత.- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడి

నవంబర్ 5 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

పిల్లల సంరక్షణ పై కలెక్టర్ గురువారం ఒక ప్రకటన మాట్లాడారు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, తల్లిదండ్రులకు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సూచన చేశారుమెదక్ జిల్లాలో అనాథగా లేదా అవాంఛితంగా మారిన శిశువులను నడిరోడ్డుపై, చెత్తకుప్పల్లో లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో వదిలివేయకుండా, ప్రభుత్వ రక్షణ కేంద్రాలకు అప్పగించాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, సామాజిక ఒత్తిళ్లు, వివాహేతర సంబంధాల కారణంగా పుట్టిన పిల్లలు కావడం లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల పిల్లలను పెంచలేని పరిస్థితి ఏర్పడినా, దయచేసి బిడ్డను వదిలివేయడం, రహస్య ప్రదేశాల్లో విడిచిపెట్టడం, చెత్తకుప్పల్లో పడేయడం లేదా ఇతరులకు అక్రమంగా అప్పగించడం వంటి చర్యలకు పాల్పడకండి. అనిసూచించారు.తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులు బిడ్డను పెంచలేని పరిస్థితుల్లో ఉంటే, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖను సంప్రదించండి. శాఖ తరఫున అవసరమైన సహాయం, రక్షణ, సహాయక చర్యలు తీసుకుంటున్నామన్నారు.వివాహేతర సంబంధాల వల్ల జన్మించిన పిల్లల విషయంలో కూడా ఎటువంటిభయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రుల వ్యక్తిగత పరిస్థితులు, సామాజిక నేపథ్యం వంటి అంశాలను గౌరవిస్తూ, చట్టబద్ధమైన విధానాల ప్రకారం బిడ్డకు రక్షణ మరియు సంరక్షణ కల్పిస్తాము. సమాచారం గోప్యంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటాము. అని వెల్లడించారు.బిడ్డను పెంచలేని వారు శాఖను సంప్రదిస్తే, చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా శిశు గృహాలు, ప్రత్యేక దత్తత సంస్థలు (ఎస్ ఏ ఏ) మరియు సంబంధిత బాలల సంరక్షణ వ్యవస్థల ద్వారా



అవసరమైన ఏర్పాట్లు చేస్తాము. బిడ్డకు ఆహారం, వసతి, వైద్యం, విద్య, భద్రతతో పాటు భవిష్యత్తులో చట్టబద్ధమైన దత్తత అవకాశాలను కూడా పరిశీలిస్తాము. అని సూచించారు.

కంచన్‌పల్లి గ్రామంలో పాలంబడి కార్యక్రమం నిర్వహణ

కౌడిపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):

కౌడిపల్లి మండలం కంచన్‌పల్లి గ్రామంలో గురువారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (ఎటిఎంఎ) సౌజన్యంతో రైతులకు పంట కోత అనంతర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి సాహితి, గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంట కోత అనంతరం రైతులు పాటించాల్సిన పంట కోత అనంతర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ధాన్యం నాణ్యతను కాపాడేందుకు సరైన సమయంలో కోత చేపట్టడం, ధాన్యాన్ని తగిన విధంగా ఆరబెట్టి సరైన తేమ శాతంతో నిల్వ చేయడం, ధాన్యాన్ని శుభ్రపరచడం, తాలు మరియు ఇతర మలినాలను తొలగించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన



కల్పించారు.అదేవిధంగా వరి పంట అవశేషాలను తగులబెట్టకుండా వాటిని సేంద్రియ ఎరువుగా లేదా పశుగ్రాసంగా వినియోగించుకోవాలని సూచించారు. పంట అవశేషాల నిర్వహణ ద్వారా నేల సారవంతతను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.రైతులు పంట కోత అనంతర యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా పాటించడం ద్వారా ధాన్యం నాణ్యతను పెంపొందించుకొని, నిల్వ నష్టాలను తగ్గించుకొని,



అధిక ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చని సూచించారు. ఈ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు పంట కోత అనంతర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించేందుకు ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి సాహితి, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచ్ పర్యవేక్షణ



కొడిపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):

కొడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణను గురువారం నాడు గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం-1, ఎంపీపీఎస్ కొడిపల్లి, బాలికల ఉన్నత పాఠశాల, ఎస్టీ గురుకుల మినీ పాఠశాలలను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పాఠశాలల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై తగిన సూచనలు చేశారు. బాలికల ఉన్నత పాఠశాలలోని డైనింగ్ హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు సర్పంచ్ కి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలకు సంబంధించిన ఇతర సమస్యలను కూడా గ్రామపంచాయతీ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రామారావు, వార్డు సభ్యురాలు చల్లా బొంతమ్మ , పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్, పంచాయతీ సిబ్బంది ఎల్లం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స

- పీఎం - భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి - ఎస్ఐ రంజిత్ రెడ్డి

నర్సాపూర్ 5 నవంబర్ (ప్రజా జ్యోతి)

పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ పట్టణ ప్రజలకు మరియు వివిధ గ్రామాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- భారత్ (ప్రైమ్ మినిస్టర్ -- రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ ' హాస్పిటలిస్ట్ సేషన్ మరియు అస్సుర్డ్ ట్రీట్మెంట్) పథకం గురించి ఎస్ఐ రంజిత్ రెడ్డి ముఖ్యమైన సమాచారం తెలియజేశారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి డబ్బుల కొరత కారణంగా వైద్యం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు:

1. రోడ్డు ప్రమాదంలో గాయపడిన అర్హులైన బాధితులకు గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు నగదు రహిత వైద్య చికిత్స అందుతుంది.
2. ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 7 రోజుల వరకు ఈ చికిత్స సదుపాయం ఉంటుంది.
3. బాధితుడి ఆదాయంతో సంబంధం లేకుండా పథకం నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి ఈ సదుపాయం వర్తిస్తుంది.
4. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, పట్టణ రహదారులు మరియు గ్రామీణ రహదారులపై జరిగిన మోటారు వాహన ప్రమాదాలకు ఈ పథకం వర్తిస్తుంది.
5. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందవచ్చు.

ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు చేయాల్సినవి

ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112కు ఫోన్ చేయాలి.- గాయపడిన వ్యక్తిని వీలైనంత త్వరగా సమీపంలోని పీఎం-భారత్ గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించాలి.ఆసుపత్రి సిబ్బందికి పీఎం -భారత్ పథకం కింద చికిత్స అందించాలని తెలియజేయాలి.

ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



రోడ్డు ప్రమాదం ఎవరికైనా,ఎప్పుడైనా జరగవచ్చు. ప్రమాద సమయంలో బాధితుడికి అందించే తక్షణ వైద్య సహాయం ఒక ప?

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్యం

- ప్రభుత్వ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.. - ఎస్ఐ మధుకర్‌రెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 05:

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి రోడ్డు ప్రమాద బాధితుల ఆసుపత్రి వైద్య సహాయ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శివ్వంపేట ఎస్ఐ చల్ల మధుకర్‌రెడ్డి సూచించారు.ఈ పథకం ద్వారా అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఏడు రోజులపాటు నగదు చెల్లించకుండానే వైద్య చికిత్స పొందే అవకాశం ఉందని తెలిపారు.జాతీయ, రాష్ట్ర,పట్టణ,గ్రామీణ రహదారుల పై జరిగే మోటారు వాహన ప్రమాదాలకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేసి,బాధితులను సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని,కుటుంబ సభ్యులు,స్నేహితులు,గ్రామ ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఎస్ఐ కోరారు.



సర్వసభ్య సమావేశంలో సమస్యలపై సర్పంచుల గళం

- కరెంటు, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- చిమ్నాపూర్‌లో హైస్కూల్,అంగన్‌వాడీ భవనాలు నిర్మించాలి

రాయికోడ్ నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మండల ప్రత్యేక అధికారి జగదీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా విద్యుత్ అంతరాయం, లోవోల్టేజ్, తాగునీటి కొరత సమస్యలపై సర్పంచులు గళమెత్తారు.రాయికోడ్ గ్రామ సర్పంచ్ రాధా మాట్లాడుతూ.. గ్రామ ప్రధాన మెయిన్ రోడ్డు రహదారి ఇరువైపులా డ్రైనేజీ సమస్య మురుకి కాలువలు నిర్మించాలని, గ్రామంలో తాగునీటి కొరతను పరిష్కరించాలని కోరారు. లోవోల్టేజ్ కారణంగా తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కుసునూరు సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నూతన అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని కోరారు. చిమ్నాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే బోర్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.అల్లాపూర్ సర్పంచ్ చరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామలలో లోవోల్టేజ్‌తో పాటు విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు లైన్‌మెన్ల కొరత కారణంగా పరిష్కారంలో జాప్యం జరుగుతోందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా విద్యుత్ సిబ్బందిని నియమించాలని కోరారు. మహబాత్ పూర్ సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని విన్నవించారు.వివిధ సర్పంచులు మాట్లాడుతూ సమావేశాల్లో సమస్యలను విని నమోదు చేసుకోవడమే



కాకుండా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎంఈఓ నరసింహులు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల విద్యార్థుల సౌకర్యార్థం చిమ్నాపూర్‌లో హైస్కూల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తహసీల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ మండలంలో ఆర్ఐ అధికారి లేకపోవడంతో రెవెన్యూ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ రైతుల పంటల నమోదు ప్రక్రియ ఒక్కొక్కరికి సుమారు ఐదు నిమిషాలు పడుతోందని, ప్రభుత్వం కేటాయించిన సమయం తక్కువగా ఉండటంతో పంటల నమోదు పూర్తి చేయడం కష్టంగా మారుతోందన్నారు. అందువల్ల పంటల నమోదు గడువును పెంచాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ రాయికోడ్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అల్లాదుర్గ్--మెటల్‌కుంట, కంకోల్--రాయికోడ్‌తో పాటు వివిధ గ్రామాల రోడ్ల నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. కుస్నూర్ వాగు బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. సర్పంచులు లేవనెత్తిన సమస్యలను



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మండల ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ముఖ్యంగా తాగునీరు,విద్యుత్ సమస్యలు తీవ్రతరం అయ్యే అవకాశం ఉందన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సర్పంచులు ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామాల్లో అక్రమంగా నీటి సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.తాగునీరు అందుబాటులో లేని ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయడం లేదా సమీప రైతుల బోర్ల ద్వారా ప్రజలకు నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.మండలంలో తహసీల్దార్ అనుమతి లేకుండా ఎవరూ బోర్లు వేయరాదని,తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.



పార్థివ దేహానికి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 05(ప్రజా జ్యోతి న్యూస్)



అనేగుంట గ్రామ పరిధిలో ఓటెల్ గడ్డ తండా వద్ద న్యాల్కల్ గ్రామ వాస్తవ్యులు ఊపీ (అసిస్టెంట్ లైన్ మెన్) హరీష్ విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించి , విద్యుత్ షాక్‌తో హరీష్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం తీరని లోటు అని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. హరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటుగా మాజి జడ్పీటీసీ స్వప్న భాస్కర్, గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రవీణ్,అనేగుంట మాజి సర్పంచ్ జగదీష్ ,వినోద్, గౌలి రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చేతికో జెండా.. ఊరికో బండి.. చలో నల్లగొండ!

రైతు సమస్యల పరిష్కారానికి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

- కరువు మండలాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించాలి

కొండాపూర్, ప్రజా జ్యోతి:

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న ఏఐకేఎస్ 36వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం కొండాపూర్ మండలంలోని తేర్పాల్ గ్రామంలో జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. అకాల వర్షాలు, కరువు పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని, కరువు మండలాలకు ప్రత్యేక నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, చట్టాలను రద్దు చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించడంతో పాటు వ్యవసాయ పరికరాలను కూడా రాయితీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, విత్తనాలు, ఎరువుల పంపిణీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు రైతాంగానికి మరింత భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. కరువు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు.ఈనెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ 36వ అఖిల భారత మహాసభల్లో జాతీయ స్థాయి రైతు నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో రైతాంగ సమస్యలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు.కావున కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటేశం, మానేయ చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపూర్‌లో నూతన అగ్రికల్చర్ ఏడీ ప్రవీణ్ చారికి ఘన సన్మానం చేసిన

కాంగ్రెస్ యువ నాయకుడు

మల్దోడ్డి తుకారాం

కల్హేర్, నవంబర్ 5, ప్రజాజ్యోతి:

నారాయణఖేడ్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా (అగ్రికల్చర్ ఏడీ) నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ చారిని కృష్ణాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు మల్దోడ్డి తుకారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ చారి రైతులకు అందిస్తున్న సేవలను మల్దోడ్డి తుకారం ప్రత్యేకంగా కొనియాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, అధిక దిగుబడుల సాధనపై ఎప్పటికప్పుడు విలువైన సూచనలు, సలహాలు అందిస్తున్నారని తెలిపారు.రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ రైతులకు అండగా నిలుస్తున్న ప్రవీణ్ చారి సేవలు అభినందనీయమని. కల్హ్ర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎంపీటిసి.శ్రీనివాస్ గౌడ్.తదితరులు ప్రజా నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మల్లేపల్లిలో విషాద ఘటన..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కొండాపూర్, ప్రజా జ్యోతి:

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయిని నాగరాజు (పేరు) రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజుకు గత కొంతకాలంగా భార్య సుజాతతో కుటుంబపరమైన గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్య సుజాత సుమారు మూడు సంవత్సరాల క్రితం భర్తను విడిచిపెట్టి గొల్లపల్లిలోని తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. అయితే 20 రోజుల క్రితం కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో ఆమె తిరిగి భర్త నాగరాజు వద్దకు మల్లేపల్లికి వచ్చింది. అయినప్పటికీ భార్యాభర్తల మధ్య చిన్నచిన్న గొడవలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో నాగరాజు నిన్న రాత్రి 8 గంటల సమయంలో తాను ఇంట్లో పడుకుంటానని చెప్పి ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు.మృతుడి తండ్రి బోయిని రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమేశ్వరి వెల్లడించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు విచారిస్తున్నారు.



పరిశోధననే ఫైనల్ కాదు

-మారుతున్న పద్ధతులు, వాస్తవికత భావనలపై ఐసర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

పరిశోధన అంటే కేవలం కొత్త విషయాలను కనుగొనడం మాత్రమే కాదని, వాటిని శాస్త్రీయంగా పరీక్షించి, తర్కబద్ధంగా విశ్లేషించి, విమర్శనాత్మకంగా మూల్యాంకనం చేసినప్పుడే అసలైన శాస్త్రీయతకు గుర్తింపు లభిస్తుందని ఐఐఎస్ఈఆర్ మొహాలీ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోషి స్పష్టం చేశారు. పరిశోధనలో ప్రశ్నించే తత్వం, ఆధారాల పరిశీలన, నిరంతర జ్ఞానాన్వేషణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'విజ్ఞాన శాస్త్రాన్ని శాస్త్రీయంగా మార్చేది ఏమిటి? మారుతున్న పద్ధతులు, వాస్తవికత భావనలు' అనే అంశంపై నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన మాట్లాడారు. తత్వశాస్త్రం, తర్కం, శాస్త్రీయ పరిశోధన, మనస్తత్వశాస్త్రాల మధ్య ఉన్న అంతర్ సంబంధాలను వివరిస్తూ శాస్త్రీయ తార్కికతకు సంబంధించిన పలు కీలక అంశాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా పరికల్పనా-అవరోహణ నమూనా, కార్ల్ పాపర్ ప్రతిపాదించిన మిథ్యావాద సిద్ధాంతం, డ్యూహెమ్-క్వైన్ సిద్ధాంతం, థామస్ కూన్ శాస్త్రీయ మార్పు సిద్ధాంతాలను



ఉదాహరణలతో వివరించారు. శాస్త్రీయ సిద్ధాంతాలను నిర్ధారించడం, వాటిని పరీక్షించడం, వాటిలోని లోపాలను గుర్తించడం ద్వారా విజ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. శాస్త్రీయ హేతుబద్ధత, పరికల్పన పరీక్ష, నిర్ధారణ, మిథ్యావాదయోగ్యత వంటి అంశాలపై జరిగిన చర్చ విద్యార్థులు, అధ్యాపకులకు కొత్త ఆలోచనలను అందించింది. శాస్త్రీయ జ్ఞానం ఎలా రూపాంతరం



చెందుతుంది? వాస్తవికతపై మన అవగాహన ఎలా మారుతుంది? అనే అంశాలపై విమర్శనాత్మకంగా ఆలోచించేలా ఈ ఉపన్యాసం ప్రేరేపించింది. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ అధ్యక్షత వహించి స్వాగత ఉపన్యాసం చేశారు. ముగింపులో డాక్టర్ ఫిలోస్ కోషి అందించిన విలువైన జ్ఞానాన్ని ప్రశంసించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవ్య వందన సమర్పణ చేశారు.

యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో పత్తి పంట నష్టాల పరిశీలన..

రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల అవగాహన

కల్హేర్, సెప్టెంబర్ 05, ప్రజాజ్యోతి:

ఎల్‌నినో ప్రభావంతో పత్తి పంటలకు వాటిల్లిన నష్టాలను అంచనా వేసేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పంట నష్టాల గణన ప్రక్రియను నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ప్రవీణ్ చారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో పత్తి పంటలను సందర్శించి, పంటల పరిస్థితిని, నష్టం వివరాలను పరిశీలించారు. పంట నష్టాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.అనంతరం కృష్ణాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. వెంకటేశం మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగి సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.



అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే శనగ, కుసుమ, ఇతర అపరాలు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా



వినియోగించుకోవాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగానికి ఎదురయ్యే నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రవీణ్ చారి, మండల వ్యవసాయ అధికారి వి. వెంకటేశం, వ్యవసాయ విస్తరణ అధికారి పి. సాయిలు, గ్రామ సర్పంచ్ మల్లోడ్డి శశికళ తుకారం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తూ... ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా..

- గోవింద్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న

- జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి

జహీరాబాద్, నవంబర్ 05(ప్రజా జ్యోతి న్యూస్)



మండలంలోని గోవింద్ పూర్ గ్రామంలో లబ్ధిదారులు పోసాని.నరసింహులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతూ, వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందిరమ్మ ఇళ్లు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు, పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తూ సామాజిక పురోగతికి బాటలు వేస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్,రాములు మరియు గోవింద్ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరన్న , గోపాల్, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓవైపు అధికారుల నోటీసులు.. మరోవైపు యథేచ్ఛగా ప్లాట్ల అమ్మకాలు!

– మల్కాపూర్ అక్రమ వెంచర్లపై అధికారుల మౌనమేంటి?– హెచ్ఎండీఏ నిబంధనలు గాలికి..

– ప్రాథమిక అనుమతుల పేరుతో బ్రోచర్ల ప్రచారం.. – అసంపూర్తి పనుల మధ్యనే విక్రయాల దందా!

– పంచాయతీ అధికారులు ఇకనైనా మేల్కొంటారా?

కొండాపూర్, ప్రజా జ్యోతి:

ఓవైపు అధికారుల నోటీసులు.. మరోవైపు వెంచర్లలో ప్లాట్ల విక్రయాలు! నిబంధనలు పాటించాల్సిన బాధ్యత వెంచర్ నిర్వాహకులదైతే, వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులది. కానీ మల్కాపూర్ శివారులో కొనసాగుతున్న వెంచర్ల వ్యవహారం చూస్తుంటే ఈ రెండు వ్యవస్థల మధ్య సమన్వయం ఎక్కడుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వెంచర్ పనులు పూర్తికాకముందే బ్రోచర్లతో ప్రచారం చేస్తూ ప్లాట్ల విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు







వినిపిస్తున్నాయి. ప్రాథమిక అనుమతులే ఉన్నాయా? తుది లేఅవుట్ అనుమతులు వచ్చాయా? మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు మాత్రం మౌనం వీడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొండాపూర్ మండలం మల్కాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి మల్లేపల్లి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని సర్వే నంబర్లు 96పీ, 100పీ, 103పీ పరిధిలో సుమారు 22,280.63 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఒక ప్రైవేట్ ఓపెన్ లేఅవుట్, సర్వే నంబర్ 94లో 40,830.9 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మరో వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఈ వెంచర్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తికాకముందే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.ఈ వ్యవహారంపై ఇప్పటికే ప్రజా జ్యోతి జాతీయ దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల తనిఖీలు, స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో కథనాలు వస్తున్నా, ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రాథమిక అనుమతుల పేరుతో ప్లాట్ల విక్రయాలు

వెంచర్లకు ప్రాథమిక అనుమతులు ఉన్నాయనే పేరుతోనే ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారా? లేక తుది లేఅవుట్ అనుమతులు కూడా పొందారా? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం అనుమతుల్లో పేర్కొన్న షరతులు, మౌలిక వసతుల కల్పన, ఇతర నిబంధనలు అమలవుతున్నాయా లేదా అన్నది సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంది.కేవలం బ్రోచర్లు ముద్రించి, ఆకర్షణీయమైన ప్రచారంతో ప్లాట్లు విక్రయించడం సులభమే కావచ్చు. కానీ కొనుగోలుదారులకు భవిష్యత్తులో అవసరమైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పార్కులు, గ్రీనరీ వంటి సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? అనుమతుల్లో పేర్కొన్న పనులు పూర్తికాకుండానే విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు ఎందుకు విచారణ చేపట్టడం లేదు?



గజం రూ.27 వేల నుంచి రూ.35 వేల వరకు ధర!

మల్కాపూర్ శివారులోని వెంచర్లలో గజం రూ.27 వేల నుంచి రూ.35 వేల వరకు ధర పలుకుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇంత భారీ ధరలకు ప్లాట్లు విక్రయిస్తున్నప్పుడు వాటికి సంబంధించిన అనుమతులు, లేఅవుట్ స్థితిగతులు, మౌలిక వసతుల వివరాలను కొనుగోలుదారులకు స్పష్టంగా తెలియజేస్తున్నారా? అన్నది పరిశీలించాల్సిన అవసరం ఉంది.ప్రజలు తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టి ప్లాట్లు కొనుగోలు చేస్తుంటారు. తీరా కొనుగోలు చేసిన తర్వాత రహదారులు లేక, డ్రైనేజీ సదుపాయాలు లేక, ఇతర మౌలిక వసతులు అందుబాటులో లేక ఇబ్బందులు పడాల్సి వస్తే బాధ్యత ఎవరిది? కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడాల్సిన అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోకపోవడానికి కారణమేంటి?



అనుమతులు లేకుండా రెండు నెలలుగా ప్రహరీ గోడ నిర్మాణం..

సర్వే నంబర్ 94 పరిధిలోని వెంచర్ చుట్టూ సుమారు రెండు నెలలుగా ప్రహరీ గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ నిర్మాణానికి సంబంధిత అనుమతులు ఉన్నాయా? లేఅవుట్‌కు మంజూరైన అనుమతుల పరిధిలోనే పనులు జరుగుతున్నాయా? నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేపడుతున్నారా? అన్న అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి.ఫిర్యాదులు వచ్చినప్పుడు విచారణ జరపడం, నిర్మాణ అనుమతులను పరిశీలించడం అధికారుల బాధ్యత కాదా? నిర్మాణం పూర్తయిన తర్వాత స్పందించడం కంటే, ఇప్పుడే వాస్తవాలను నిగ్గు తేల్చడం అవసరం కాదా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

నోటీసులు ఇచ్చినట్టేనా.. చర్యలు తీసుకున్నట్టేనా?

ఒకవైపు నోటీసుల వ్యవహారం.. మరోవైపు వెంచర్ పనులు, ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారా? లేక నోటీసుల అనంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నారా? నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే తదుపరి చర్యలు ఏమిటి? అన్న విషయాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.గ్రామ పంచాయతీ పరిధిలోని అంశాలపై పంచాయతీ అధికారులు, హెచ్ఎండీఏ అనుమతులు, లేఅవుట్ షరతులపై సంబంధిత అధికారులు సమన్వయంతో విచారణ చేపట్టాలి. ఒక శాఖ మరొక శాఖపై బాధ్యత నెట్టకుండా, ఎవరి పరిధిలోని బాధ్యతలను వారు నిర్వర్తించాలి.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించేరా?

మల్కాపూర్ శివారులోని సర్వే నంబర్లు 96పీ, 100పీ, 103పీ, 94 పరిధిలో కొనసాగుతున్న వెంచర్లపై జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు, సంబంధిత పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలి. అనుమతుల పత్రాలు, ప్రాథమిక మరియు తుది లేఅవుట్ స్థితి, మౌలిక వసతుల పనుల పురోగతి, ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అనుమతులను సమగ్రంగా పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఎలాంటి ఉల్లంఘనలు లేవని తేలితే అనుమతుల వివరాలను ఆధారాలతో ప్రజలకు వెల్లడించాలి. ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్య ప్రజలు మోసపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.



ప్రజా జ్యోతి సూటి ప్రశ్నలు.

ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయా? సర్వే నంబర్లు 96పీ, 100పీ, 103పీ, 94లో తుది లేఅవుట్ అనుమతులు ఉన్నాయా?మౌలిక వసతుల పనులు పూర్తికాకముందే విక్రయాలు చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ ఎందుకు లేదు?సర్వే నంబర్ 94లో ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా?నోటీసులు జారీ చేసినట్లయితే తదుపరి చర్యలు ఏమిటి?వరుసగా పత్రికల్లో కథనాలు వచ్చినా క్షేత్రస్థాయి తనిఖీలు ఎందుకు చేపట్టడం లేదు?ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయే సామాన్య ప్రజలకు బాధ్యత ఎవరు వహిస్తారు?

అధికారుల మౌనం వెంచర్ నిర్వాహకులకు వరమా?

ప్రజలకు శాపమా?

ప్రజల ఫిర్యాదులు, పత్రికల కథనాలు, అధికారుల నోటీసులు.. అన్నీ ఉన్నా సమస్యకు పరిష్కారం కనిపించకపోవడం అందోళన కలిగిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వీడాలి. అక్రమాలు జరిగితే ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలి. లేదంటే భవిష్యత్తులో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్య ప్రజలే భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మేల్కొని మల్కాపూర్ వెంచర్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి.

రేకుల షెడ్ల రాజ్యం.. అధికారుల నిర్లక్ష్య సామ్రాజ్యం!

- మల్కాపూర్ నుండి గొల్లపల్లి ప్రధాన రహదారిపై

యథేచ్ఛగా వ్యాపార నిర్మాణాలు..

- నాలా కన్వర్షన్ ఉందా? పంచాయతీ అనుమతులు ఉన్నాయా?

- పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ ఏది?




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
12 Aug 2026 - Page 1

ఇళ్ల పేరుతో అనుమతులు..
వ్యాపారాలు మాత్రం కమర్షియల్!

మార్కాపూర్ నుండి గొల్లపల్లి ప్రధాన రహదారి వెంట పుట్టగొడుగుల్లా రేకుల షెడ్లు..
కమర్షియల్ విద్యుత్ మీటర్లు లేకుండానే వ్యాపారాలా?
వ్యవసాయ బోర్ల నీటిని వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారా?
అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం..

ఇళ్ల పేరుతో అనుమతులు.. వ్యాపారాలు మాత్రం కమర్షియల్!
అధికారుల కళ్లకు కనిపించవా? లేక అనుమతులకు అందరూ ఉన్నారా?

కొండాపూర్ ప్రజా జ్యోతి
మార్కాపూర్ గ్రామం నుంచి గొల్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఇళ్ల నిర్మాణం పేరుతో అనుమతులు తీసుకుని, వాటిని వ్యాపార కార్యకలాపాలకు -మిగతా 3లో

కొండాపూర్, ప్రజా జ్యోతి:

మల్కాపూర్ గ్రామం నుండి గుల్లపల్లి గ్రామం వరకు ప్రధాన రహదారి పక్కన ఎక్కడ చూసినా రేకుల షెడ్లే దర్శనమిస్తున్నాయి. వ్యాపారాల పేరుతో తాత్కాలిక నిర్మాణాలు చేపడుతూ పుట్టగొడుగుల్లా షెడ్లు వెలుస్తున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ మాత్రం కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ నుంచి గొల్లపల్లి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యాపార షెడ్ల ఏర్పాటు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అసలు వీటికి అనుమతులు ఉన్నాయా? వ్యవసాయ భూముల్లో షెడ్లు నిర్మిస్తుంటే నాలా కన్వర్షన్ చేశారా? గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

పుట్టగొడుగుల్లా రేకుల షెడ్లు!

మల్కాపూర్ నుంచి గొల్లపల్లి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి పలుచోట్ల రేకుల షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. తాత్కాలిక హంగులతో నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి పక్కనే వరుసగా షెడ్లు ఏర్పాటు అవుతున్నా వాటి నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించే యంత్రాంగం ఎక్కడుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నాలా కన్వర్షన్ లేకుండానే వ్యాపారాలా?

వ్యవసాయ భూములను వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లయితే సంబంధిత నాలా కన్వర్షన్ అనుమతులు పొందారా? భూమి వినియోగ మార్పు నిబంధనలు పాటించారా? పంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా? అన్న అంశాలను రెవెన్యూ, పంచాయతీ అధికారులు పరిశీలించాల్సి ఉంది. కేవలం రేకుల షెడ్లు మాత్రమే ఏర్పాటు చేశామని చెప్పి నిబంధనలను పక్కన పెట్టవచ్చా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

గ్రామాలకు వెళ్లే అధికారుల కళ్లకు కనిపించడం లేదా?

మల్కాపూర్ నుంచి గొల్లపల్లి వరకు ఇదే ప్రధాన రహదారిపై అధికారులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ రహదారి వెంబడి వెలుస్తున్న షెడ్లు వారి దృష్టికి రావడం లేదా? గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శుల బాధ్యత ఏమిటి? అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం లేదా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

రహదారి భద్రతకు ముప్పు కలగకుండా చూడాలి!

ప్రధాన రహదారి పక్కనే వ్యాపార షెడ్లు ఏర్పాటు చేయడంతో వాహనాల పార్కింగ్, వినియోగదారుల రాకపోకలు, రహదారి భద్రతపై కూడా అధికారులు దృష్టి సారించాలి. రోడ్డు మార్జిన్లు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయా? రహదారి హద్దులకు లోబడి నిర్మాణాలు చేపడుతున్నారా? అనే అంశాలపై సంబంధిత శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలి.

అధికారుల పర్యవేక్షణ ఏది?

గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణాల అనుమతులు, రెవెన్యూ పరిధిలో భూమి వినియోగ మార్పులు, రహదారి శాఖ పరిధిలో రోడ్డు హద్దుల పరిరక్షణ వంటి అంశాలపై సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి. మల్కాపూర్ నుంచి గొల్లపల్లి వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న వ్యాపార షెడ్ల వివరాలను సేకరించి, వాటి అనుమతులను పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

ప్రజా జ్యోతి సూటి ప్రశ్నలు!

మల్కాపూర్ నుంచి గొల్లపల్లి వరకు ఎన్ని రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు?వ్యాపార షెడ్లకు గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయా? వ్యవసాయ భూములను వ్యాపార అవసరాలకు వినియోగిస్తే నాలా కన్వర్షన్ చేశారా?ప్రధాన రహదారి హద్దులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారా?పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారా? అనుమతులు లేని నిర్మాణాలు ఉంటే చర్యలు ఎప్పుడు తీసుకుంటారు?తాత్కాలిక షెడ్ల పేరుతో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా? అధికారుల మౌనం వెనుక కారణమేంటి?మల్కాపూర్ నుండి గొల్లపల్లి ప్రధాన రహదారి వెంబడి వెలుస్తున్న రేకుల షెడ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తక్షణమే స్పందించాలి. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి అనుమతులు ఉన్నాయా లేదా అన్నది ప్రజలకు వెల్లడించాలి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని రహదారి వెంబడి జరుగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంపీఓ యాదగిరి వివరణ

మల్కాపూర్ నుండి గొల్లపల్లి వరకు రోడ్డు కిరువైపులు ఉన్న రేకుల షెడ్ల వివరాలు పంచాయతీ కార్యదర్శులను అడిగి వివరాలు తెలుసుకుంటాను. అనుమతులు ఉన్నాయో లేవో నా దృష్టికి రాలేదు. అనుమతులు లేకుండా వ్యాపార షెడ్లు ఏవైనా ఉంటే వాటిపై తగు చర్యలు తీసుకుంటాం.. అనుమతులు లేకుండా రోడ్డుకు ఇరువైపులా రేకుల షెడ్లతో వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదు.

బాచుపల్లి మినీ గురుకులంలో వైద్య శిబిరం..
విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు అందించాలి -- డాక్టర్ జెబా







కల్హేర్, నవంబర్ 5, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని బాచుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మినీ గురుకుల (ఎంజేపీ బీసీ బాలికల) వసతి గృహాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ జెబా సందర్శించి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, తాగునీటి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు.విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు పైబడిన బాలికల్లో యుక్తవయస్సులో శరీరంలో చోటుచేసుకునే హార్మోన్ల మార్పులు, శారీరక ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ దశలో బాలికలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి వంటగదిని పరిశీలించారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, కూరగాయలను పరిశుభ్రమైన నీటితో కడిగి, నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన, పౌష్టికాహారాన్ని తయారు చేసి విద్యార్థినులకు అందించాలని సూచించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించడంతో పాటు ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి భోజనం చేశారు.విద్యార్థినులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వసతి గృహంలో అందుబాటులో ఉండే ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు తీసుకోవాలని డాక్టర్ జెబా తెలిపారు. అవసరమైతే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారంపై వసతి గృహ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె పేర్కొన్నారు.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి
బిందు, తుంపర సేద్యంతో నీటి వృథాను అరికట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు
- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి పి. సోమేశ్వరరావు







సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :-

ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కోహిర్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల్లోని రైతుల పొలాలను సందర్శించి, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న బిందు సేద్యం, తుంపర సేద్యం యూనిట్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగం, వాటి ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిందు, తుంపర సేద్య పద్ధతుల ద్వారా పంటలకు అవసరమైన నీటిని సరైన సమయంలో, తగిన పరిమాణంలో అందించవచ్చని తెలిపారు. తద్వారా నీటి వృథాను గణనీయంగా తగ్గించడంతో పాటు, తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే పరిస్థితుల్లో సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో రైతులు ఆధునిక సూక్ష్మ సేద్య పద్ధతులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రైతు నీటి పొదుపు పద్ధతులను అనుసరిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఈపీసీ మహీంద్ర ఇరిగేషన్ డి సి ఓ జైపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో వ్యాస, క్విజ్ పోటీలు

నవంబర్ 20లోగా మూడు స్థాయిల్లో పోటీలు పూర్తి చేయాలి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

భవిష్యత్ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్య స్ఫూర్తిని పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల్లోని ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో వ్యాస రచన , క్విజ్ పోటీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ ఆదేశించారు. నవంబర్ 20వ తేదీలోగా మూడు స్థాయిల్లో పోటీలను పూర్తి చేయాలని సూచించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోటీల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి జిల్లా నుంచి అదనపు కలెక్టర్ సంగీత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నవంబర్ 2 నుంచి 20వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహించనున్నారు. తొలుత పాఠశాలలు, కళాశాలల్లో సంస్థాగత స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రతి సంస్థ నుంచి ప్రతి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేస్తారు. అక్కడ ప్రతి పోటీలో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన 10 మంది విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయాలనీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు . పాఠశాలలు, కళాశాలల స్థాయి పోటీలు నవంబర్ 2 నుండి 7 వరకు , అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు నవంబర్ 10 నుంచి 13 వరకు, జిల్లా స్థాయి పోటీలు నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నారు. వ్యాస పోటీలకు ఓటింగ్ ప్రాముఖ్యత, శుద్ధమైన ఓటర్ల జాబితా ప్రాముఖ్యత అనే అంశాలను కేటాయించారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసాలు రాయవచ్చును . ప్రతి స్థాయిలో పోటీల మూల్యాంకనానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి




విజేతలను ఎంపిక చేయనున్నారు. జిల్లా స్థాయి విజేతల జాబితా, ప్రచార వివరాలతో కూడిన సమగ్ర నివేదికను నవంబర్ 25వ తేదీలోగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు స్వీప్ నోడల్ అధికారి సమన్వయం, పర్యవేక్షణలో సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన అర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం

జహీరాబాద్, నవంబర్ 05(ప్రజా జ్యోతి న్యూస్)

గురువారం అనేగుంట గ్రామ పరిధిలో ఓటెల్ గడ్డ తండా వద్ద న్యాల్ కల్ గ్రామ వాస్తవ్యులు విద్యుత్ శాఖ ఏ ఎల్ ఎం (అసిస్టెంట్ లైన్ మెన్) హరీష్ జహీరాబాద్ మండలం అనేకుంట గ్రామంలో విధి నిర్వాహణ లో విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్థిక దేహానికి నివాళాలు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. విద్యుత్ షాక్‌తో హరీష్ మృతి చెందడం చాలా బాధాకర మని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. పార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలో మాజి జడ్పీటీసీ స్వప్న భాస్కర్, సర్పంచ్ లు జ్యోతి ప్రవీణ్, చేస్మోద్దీన్, మాజీ సర్పంచ్ లు అంబు నాయక్, సత్యనారాయణ, చిన్నారెడ్డి, నాయకులు మైనొద్దీన్, యం.డి.సలీమ్, సైఫ్, స్వామీ దాస్, సురేష్, సి.అశోక్, జగన్, శ్రీనివాస్, గైబప్పా, మరియు విద్యుత్ శాఖ డి.ఈ.ఈ శ్రీనివాస్, ఎ.డి నాగరాజ్, మహేష్, మోహన్, ప్రభు, కొండన్న, రాజేష్, తదితరులు ఉన్నారు.




సౌమ్యతకు మారుపేరు..

మంచితనానికి నిలువెత్తు నిదర్శనం..

- మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

జహీరాబాద్ నవంబర్ 05(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణ అభివృద్ధి లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ జన్మదినం సందర్భంగా ఆయనకు పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, అభిమానులు, శ్రేయోభి లాషులు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సౌమ్య స్వభావం, కలుపు గోలుతనం, ఆత్మీయత, ప్రజలతో మమేక మయ్యే తత్వం ఆయన ప్రత్యేకత లుగా నిలుస్తున్నాయి. పదవిని బాధ్యతగా భావిస్తూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించా లనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.పట్టణంలో వివిధ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, వీధిదీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తూ జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధి పనుల అమలులో అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజల సమన్వ యంతో ముందుకు సాగడం విశేషం. ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆయన ఆలోచన పట్టణ ప్రజల్లో ఆశలు కలిగిస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలతో సత్సంబంధాలు కొనసా గిస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని ఆయన వైఖరి అభినందనీయం. ఈ జన్మదినం సందర్భంగా మహమ్మద్ యూనుస్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషా లతో చిరకాలం ప్రజాసేవలో



కొన సాగాలని, జహీరాబాద్ పట్టణ అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. సౌమ్యతతో ప్రజల మనసులు గెలుచుకుంటూ.. అభివృద్ధితో పట్టణానికి కొత్త దిశ చూపుతూ... మరెన్నో జన్మదిన వేడుకలు జరుపు కోవాలని శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు.

చట్టాలపై అవగాహనతోనే సత్వర న్యాయం..

- పేదలకు ఉచిత న్యాయ సలహాలు..

- కేసుల సత్వర పరిష్కారానికి ప్రజలు సహకరించాలి- జోగిపేట కోర్టులో 1,700 పెండింగ్ కేసులు..- సాక్షులు భయపడకుండా ముందుకు రావాలి

- జోగిపేట కోర్టు జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్





అందోలు నవంబర్ 05, (ప్రజాజ్యోతి):

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, న్యాయపరమైన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించడమే లీగల్ అవేర్‌నెస్ క్యాంపుల ప్రధాన ఉద్దేశమని జోగిపేట కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన 'న్యాయ అవగాహన సదస్సు' లో పాల్గొని మాట్లాడారు. పేదలకు ఉచితంగా న్యాయ సలహాలు జోగిపేట కోర్టులో అందుబాటులో ఉన్నాయని, న్యాయ సహాయం అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగిపేట కోర్టులో ప్రస్తుతం సుమారు 1,700 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో 600 సివిల్ కేసులు, 1,100 క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. కేసుల సత్వర పరిష్కారానికి కక్షిదారులు, న్యాయవాదులు, సాక్షులు సమన్వయంతో ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా కేసుల విచారణలో సాక్షుల పాత్ర అత్యంత కీలకమని, బెదిరింపులకు భయపడకుండా, ప్రలోభాలకు లొంగకుండా నిజాలను నిర్భయంగా వెల్లడించాలని సూచించారు. బలమైన సాక్ష్యాధారాలు లేకపోవడం వల్ల అనేక కేసుల్లో నిందితులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని పేర్కొన్నారు.

ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు

ఆస్తి తగాదాలు, భూ సరిహద్దుల వివాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. తల్లిదండ్రుల ఆస్తిలో చట్టప్రకారం కుమార్తెలకు కూడా కుమారులతో సమాన హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. ఆడపిల్లకు పెళ్లి సమయంలో కట్నం ఇచ్చామని చెప్పి ఆస్తిలో వాటా నిరాకరించడం చట్టబద్ధం కాదని వివరించారు. అలాగే చెక్కులపై సంతకం చేసి ఖాళీగా ఇతరులకు ఇవ్వడం వల్ల ఆర్థిక మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని, చెక్కులో నగదు వివరాలు నమోదు చేయకుండా సంతకాలు చేయవద్దని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలతో నష్టపోతే పరిహారం పొందవచ్చు

రైతులు నకిలీ విత్తనాలు, నాణ్యతలేని వ్యవసాయ ఉత్పత్తుల కారణంగా నష్టపోతే చట్టపరమైన మార్గాల్లో పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు మోసపోయినప్పుడు మౌనంగా ఉండకుండా సంబంధిత ఆధారాలతో న్యాయ సహాయం పొందాలని న్యాయవాది వెంకటేశం సూచించారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు

రోడ్డు ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా ప్రధాన కారణమని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. కోర్టులంటే భయపడాల్సిన అవసరం లేదని, న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు ముందుకు వచ్చి పరిష్కారం పొందాలని పిలుపునిచ్చారు. జోగిపేట కోర్టులో న్యాయవాదుల ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందే అవకాశం ఉందని, ప్రజలు దీనిని వినియోగించుకోవాలని కోరారు.

జాతీయ రహదారిపై రాంగ్ రూట్ ప్రయాణాలపై ఫిర్యాదు

కార్యక్రమంలో గ్రామస్తులు మరో కీలక సమస్యను న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. జోగిపేట నుంచి వచ్చే వాహనదారులు రాంసాన్‌పల్లి--కన్సాన్‌పల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అండర్‌పాస్‌ను వినియోగించకుండా రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నారని, దీనివల్ల తరచూ ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని వివరించారు. ఈ ప్రమాదకర ప్రయాణాలకు అడ్డుకట్ట వేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై న్యాయమూర్తి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ షంశీర్ బేగ్, న్యాయవాదులు నర్సింలు, మల్లేష్, వెంకటేశం, వెంకటకృష్ణ, లోకేష్, మండల లీగల్ ప్రతినిధులు శ్రీనివాస్, సతీష్, గ్రామ పెద్దలు మహిపాల్, ఉపసర్పంచ్ పెంటయ్య, యువకులు ఈశ్వర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- వరి రైతులకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి

- ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నాలు

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ డిమాండ్



కల్లూర్, నవంబర్ 5, ప్రజాజ్యోతి:

ఎల్‌నినో ప్రభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున, పత్తి, మిరప, కంది తదితర వాణిజ్య పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎన్. ఆనంద్, రెహమాన్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్‌లతో కలిసి ఈ.టి. నరసింహ నారాయణఖేడ్, మనూర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఎల్‌నినో ప్రభావంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఎండిపోయి దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధిత రైతులను కలిసి వారి సమస్యలు, పంట నష్టాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈ.టి. నరసింహ మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పత్తి సాగుకు ఎకరాకు సుమారు లక్ష రూపాయల వరకు పెట్టుబడి అవుతున్నప్పటికీ, అశించిన దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో రైతులు అప్పులు, వడ్డీల భారంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతులకు జరిగిన పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాగు వివరాలు, దెబ్బతిన్న పంటల విస్తీర్ణం, ఆర్థిక నష్టాలను నమోదు చేసేందుకు సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపడుతున్నట్లు తెలిపారు. సేకరించిన వివరాలను ప్రభుత్వానికి అందజేసి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి మండలంలో తహసీల్దార్ల (ఎంఆర్ఓ) ఆధ్వర్యంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమగ్ర పంట నష్టాల సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి రైతుల పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు.

సీపీఐ ప్రధాన డిమాండ్లు ఇవే..

పంట నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిరప, కంది తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల పరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటలు కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతుల పాత రుణాలను రద్దు చేయాలని లేదా రుణాల చెల్లింపు గడువును పొడిగించాలని కోరారు. తదుపరి పంట సాగు కోసం సహకార, జాతీయ బ్యాంకుల ద్వారా వడ్డీలేని కొత్త రుణాలు మంజూరు చేయాలని సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమాను ప్రతి రైతుకు వర్తింపజేసి, పెండింగ్‌లో ఉన్న బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రాబోయే రబీ, ముందస్తు ఖరీఫ్ సాగు కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు.

10న కలెక్టరేట్ల ఎదుట సీపీఐ ధర్నాలు

రైతులకు జరిగిన పంట నష్టాలపై సేకరించిన వివరాలతో ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ.టి. నరసింహ ప్రకటించారు. రైతులకు న్యాయం జరిగే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాలు కొనసాగిస్తామని, అవసరమైతే హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రైతుల సమస్యల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని, రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు సమన్వయంతో తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ వేగవంతం చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సీబీఐ సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఈ.టి. నరసింహ డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ప్రాజెక్టుపై పలు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. ఇంజినీరింగ్ నిపుణుల నివేదిక ఆధారంగా విచారణ జరిపి కేసును సీబీఐకి అప్పగించినప్పటికీ,



ఏడాదికి పైగా గడుస్తున్నా ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, బాధ్యుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాధనంతో నిర్మించే భారీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిర్లక్ష్యానికి పాల్పడే రాజకీయ నాయకులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి న్యాయం జరిగే వరకు సీపీఐ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని, బాధిత రైతులకు అండగా నిలుస్తుందని ఈ.టి. నరసింహ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎన్. ఆనంద్, రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రెడ్డి, అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సతీష్, ప్రేమ్ కుమార్, రైతులు జైపాల్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.